

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో **ఒక పూర్తి పేజీ**

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

11-07-2025, శుక్రవారం




తెలంగాణలో మళ్లీ వర్షాలు చెలరేగాయి

## ఆగస్టు చివరికల్లా తెలంగాణాలో ఎన్నికల ప్రక్రియ పూర్తి!



**జూలై11: తెలంగాణలో స్థానిక సంస్థల** ఎన్నికల ప్రక్రియ ఆగస్టు చివరి వరకు పూర్తి కానుంది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రభుత్వ వర్గాల సమాచారం మేరకు ముందుగా పరిషత్ ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హైకోర్టు ఆదేశాల ప్రకారం, సెప్టెంబర్ 30లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం పంచాయతీ రాజ్ చట్ట సవరణకు సంబంధించిన ఆర్డినెన్స్‌ను త్వరలో గవర్నర్ ఆమోదించే అవకాశం ఉంది. వారం రోజుల్లో ఆర్డినెన్స్‌కి ఆమోదం లభించనున్నట్లు అంచనా. ఆ తర్వాత పదిహేను రోజులలోపు రిజర్వేషన్లను ఖరారు చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై ప్రభుత్వ ధ్యాస ఉంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ చురుగ్గా ఏర్పాట్లు ఇతరి ప్రక్రియలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను రాష్ట్ర ఎన్నికల కమిషన్ వేగంగా నిర్వహిస్తోంది. బూత్‌ల ఏర్పాట్లు, ఓటర్ల జాబితా తుది రూపకల్పన వంటి అంశాలపై పని జరుగుతోంది. ఈసారి ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల సమన్వయంతో సర్కార్ ముందడుగు వేస్తోంది. రాజీవ్ యువవికాసం" పథకాన్ని కార్యరూపం దిద్దే పథకాన్ని కార్యరూపం దిద్దే అంశం ప్రస్తావనకు రావచ్చు. యువతకు ఉద్యోగ నైపుణ్యాలు, శిక్షణ, స్వయం, ఉపాధి, కల్పించేందుకు ఈపథకం రూపొందిం చబడుతోంది.

# తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయాలు

**జూలై11:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి** అధ్యక్షతన జూలై 10న జరిగిన క్యాబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బీసీ)కు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితిలో ఈ నిర్ణయం వేగంగా తీసుకున్నట్లు మంత్రులు పేర్కొన్నారు. సంబంధిత ఆర్డినెన్స్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇది బీసీ తరగతులకు రాజకీయ ప్రతినిధిత్వాన్ని బలోపేతం చేసే దిశగా చేపట్టిన నిర్ణయంగా పేర్కొనవచ్చు. విద్య, పరిపాలన రంగాల్లో సంస్కరణలు క్యాబినెట్ సమావేశంలో విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి అమిటీ, సెంచరీ రిహాబిలిటేషన్ సంస్థలను విశ్వవిద్యాలయాలుగా అభివృద్ధి చేసేందుకు బిల్లుకు ఆమోదం తెలిపింది. తెలంగాణ విద్యార్థుల కోసం 50 శాతం సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. ఇదే సమావేశంలో గత క్యాబినెట్ సమావేశాల సారాంశాన్ని ప్రజలకు తెలిపే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటి వరకు 327 అంశాల్లో 96 శాతం అమలు చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఇకపై ప్రతి రెండు వారాలకు ఒకసారి క్యాబినెట్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. మేడిగడ్డపై లోతైన చర్చ, ఇతర కీలక అంశాలు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ లోపాలపై వచ్చిన జాతీయ నివేదికలపై సమగ్రంగా చర్చించడంతో పాటు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్ణయాలపై సమీక్ష జరిపారు. అప్పటి క్యాబినెట్ మినిట్స్‌ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు అందించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో స్టాంప్ రిజిస్ట్రేషన్ చట్టం సవరణ, గోశాలల నిర్మాణం, రేషన్ కార్డుల జారీ, మహిళల సంక్షేమం వంటి అంశాలపై కూడా చర్చ జరిగింది. రాష్ట్రంలో కులగణన విజయవంతంగా పూర్తవడంతో బీసీ జనాభా 46.25 గా నమోదు కావడం, భవిష్యత్తు పథకాల రూపకల్పనకు ఇది దోహదపడుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో



విద్య, పరిపాలన రంగాల్లో సంస్కరణలు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆమోదం తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో ఇప్పటికే ఈ మేరకు బిల్లును ఆమోదించగా, ఇప్పుడు మంత్రివర్గం ఆమోదంతో రిజర్వేషన్ అమలుకు మార్గం సుగమమైంది. రాష్ట్రంలో సగం కంటే ఎక్కువ జనాభా ఉన్న బీసీలకు ఇది పెద్ద విజయం. దీనిపై బీసీ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణ – కుల గణన ఆధారంగా నిర్ణయం ఈ నిర్ణయం కోసం ప్రభుత్వం ముందస్తుగా పలు చర్యలు తీసుకుంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసి, రాష్ట్ర ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో కుల గణన చేపట్టింది. వీటి ఆధారంగా ప్రభుత్వం ఎంపిరికల్ డేటాను సమకూర్చింది. పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థాయిలో నియోజకవర్గాల విభజన చేసి రిజర్వేషన్ల అమలు చేసే విధంగా ప్రణాళిక రూపొందించారు. రిజర్వేషన్ పెంపుతో పాటు పంచాయతీరాజ్ చట్టం 2018లో సవరణకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉద్యోగాల భర్తీ, విద్య, గోశాలల అభివృద్ధిపై కీలక నిర్ణయాలు ఈ కేబినెట్ సమావేశంలో మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా 22,000 ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే 60,000 ఉద్యోగాలు భర్తీ కాగా, మరో 17,000 నియామక ప్రక్రియలో ఉన్నాయి. అదే విధంగా, తిలీగ్రా, సెయింట్ మేరీస్ అనే రెండు ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతి ఇచ్చారు. తెలంగాణ విద్యార్థులకు యూనివర్సిటీలో 50అడ్మిషన్ల రిజర్వేషన్ ఇవ్వనున్నారు. గోశాలల అభివృద్ధికి ప్రత్యేక కమిటీను తీసుకొస్తున్నది.


# మహిళా సంఘాలకు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల రుణం



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభవార్త

**హైదరాబాద్ జూలై11 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టింది. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇల్లు కట్టుకోలేని లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందిస్తున్నారు. యాదాద్రి జిల్లాలో మొదటి విడతగా 9,175 ఇళ్లను మంజూరు చేయగా, ఇప్పటివరకు 393 మందికి రూ.4.34 కోట్ల రుణాలు అందజేశారు. త్వరలో మున్సిపాలిటీల్లోని లబ్ధిదారులకు కూడా రుణాలు ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు విడతల్లో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేసింది. శరవేగంగా ఇంటి నిర్మాణ పనులు సాగుతున్నాయి. మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా లబ్ధిదారులకు రుణాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇల్లు కట్టుకోలేకపోతున్న లబ్ధిదారులకు ప్రభుత్వ నిర్ణయం వల్ల ఊరట లభిస్తోంది. యాదాద్రి జిల్లాలో మొదటి విడతగా 9.175 ఇందిరమ్మ ఇండ్ల ను ప్రభుత్వం మంజూరు చేసింది. లబ్ధిదారులకు రుణాలు ఇప్పించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. యాదాద్రి జిల్లాలో మొదటి విడతగా 9,175 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇల్లు మంజూరైన సమయంలోనే పేదలకు రుణాలు ఇప్పిస్తామని ప్రభుత్వం తెలిపింది. జిల్లాలో 5,980 ఇండ్లకు పునాది వేశారు. రుణాలు ఇచ్చేలా చాలామంది డబ్బులు లేక ఇల్లుకట్టడం మొదలు పెట్టలేదు. దీంతో లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు మహిళా సంఘాల్లో సభ్యులై ఉంటే రుణం తీసుకోవడానికి అర్హులు. సంఘాల లీడర్లతో అధికారులు మాట్లాడి రుణాలు ఇచ్చేలా చూస్తున్నారు. మూడు రకాలుగా రుణాలు తీసుకునే అవకాశం ఉంది. బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి, సంఘం అంతర్గత పొదుపు ద్వారా రుణం ఇస్తారు. డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్మెంట్ ఏజెన్సీ (డీఆర్డీఏ) ఇందుకు సంబంధించిన బాధ్యతలు చూసుకుంటుంది. సభ్యుల అర్హతను బట్టి రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు రుణం ఇస్తారు. సంఘంలో తీసుకున్న రుణాన్ని 10 వాయిదాల్లో కట్టవచ్చు. గతంలో రుణం తీసుకుంటే, ప్రభుత్వం నాలుగు విడతలుగా ఇచ్చే డబ్బులోంచి ఆరుణం చెల్లించాల్సి వచింది.

# జగన్ అక్రమాస్తుల కేసులు కొట్టివేయండి. హైకోర్టులో దాల్మియా సిమెంట్స్



**జూలై11: విజయవాడ:** ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అక్రమాస్తుల వ్యవహారంలో నమోదు చేసిన సీబీఐ కేసును కొట్టివేయాలని కోరుతూ దాల్మియా సిమెంట్స్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అప్పటి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్‌కు అక్రమ పద్ధతుల్లో లీజులు కట్టబెట్టినందుకు ప్రతిఫలంగా ఆయన కుమారుడు జగన్ కంపెనీల్లో దాల్మియా సిమెంట్స్ రూ.95 కోట్ల ముడుపులను పెట్టుబడిగా పెట్టిందని సీబీఐ కేసు నమోదు చేసింది. భారత సిమెంట్స్లో దాల్మియా వాటాలను ఫ్రెంచి కంపెనీకి విక్రయించగా రూ.146.58 కోట్లు వచ్చింది. అందులో పెట్టుబడులపై లాభం పన్ను పోనూ రూ.139 కోట్లు మిగిలింది. ఈ సొమ్మును ఖాతాల్లో చూపకుండా హవాలా మార్గంలో జగన్కు రూ.55 కోట్లు అందించిందని పేర్కొంది. దాల్మియా ఉద్యోగి జాయ్దీప్ బసు నుంచి ఆదాయపు పన్ను శాఖ స్వాధీనం చేసుకున్న పెన్ డ్రైవ్ నుంచి రాబట్టిన సమాచారం ప్రకారం సీబీఐ దర్యాప్తును కొనసాగించగా జేఆర్ ఖాతాలో రూ.55 కోట్లకు సంబంధించిన లావాదేవీలు బయటపడ్డాయని, జేఆర్ అంటే జగన్ మోహన్ రెడ్డినని పేర్కొంది. హవాలా మార్గాల్లో వచ్చిన సొమ్ము కేసు హవాలా మార్గాల్లో వచ్చిన సొమ్ముకు సంబంధించి ఆడిటర్ విజయసాయి రెడ్డికి పునీత్ దాల్మియా, దాల్మియా ఉద్యోగుల మధ్య సంకేత భాషలో ఈమెయిల్ వ్యవహారాలు నడిచాయని తెలిపింది. 3500 టన్నులు అందాయంటే రూ.35 కోట్లు అందాయంటూ కోడ్ భాషలో సాగిన ఈమెయిల్ గుట్టు రట్టయిందని సీబీఐ పేర్కొంది. అయితే అక్రమంగా నమోదు చేసిన ఈ కేసును కొట్టివేయాలంటూ దాల్మియా సిమెంట్స్ దాఖలు చేసిన పిటిషన్పై జస్టిస్ కె. లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది టి. నిరంజన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ చట్టవిరుద్ధంగా లీజులు మంజూరైతే జరిమానాలు ఉంటాయి తప్ప క్రిమినల్ కేసు ఉండదన్నారు. సీబీఐ ఆరోపణలు: సంకేత భాష, పెన్ డ్రైవ్ ఆధారాలు నీకదినాకిది పెట్టుబడులు పెట్టారని సీబీఐ ఆరోపిస్తోందని, దీన్ని విక్రయించడం ద్వారా లాభాలు వచ్చాయన్నారు. విక్రయించిన సొమ్ము జగన్ కు అందిందని ఈ విషయం పెన్ డ్రైవ్ ద్వారా బయటపడిందని సీబీఐ అంటోందని, ఈమెయిళ్లతో సంకేత భాష వినియోగించారాన్న ఊహాజనిత సీబీఐ నిరాకరించిందన్నారు. ఈకేసు ఆధారంగా ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆస్తులను జప్తు చేస్తోం దని అందువల్ల విచారణను నిలిపి వేయాలని కోరారు. సీబీఐ తరఫు ప్రత్యేక న్యాయవాది శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపిస్తూ ఇదే కోర్టు ఇండియా సిమెంట్స్ కేసులో ఇచ్చిన తీర్పును ఆధారంగా చేసుకుని దాల్మియా సిమెంట్స్ ఈ పిటిషన్ దాఖలు చేసిం దన్నారు. ఇండియా సిమెంట్సై కేసును కొట్టివేస్తూ ఈ కోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టులో అప్పీలు దాఖలు చేశామని చెప్పారు. పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేస్తామని అన్నారు. దీనికి న్యాయమూర్తి అనుమతిస్తూ విచారణను ఈనెల 23కి వాయిదా వేశారు.

# ప్రభుత్వ స్కూళ్లలో పెరిగిన అడ్మిషన్లు



**జూలై11: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ** పాఠశాలలపై విశ్వాసం పెరుగుతోంది. తాజాగా వచ్చిన గణాంకాల ప్రకారం, 2024-25 విద్యా సంవత్సరానికి ఇప్పటి వరకు 3.68 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ తీసుకున్నారు. ఇది గత ఏడాది ఇదే సమయంలో నమోదైన 2.9 లక్షలతో పోలిస్తే గణనీయంగా అధికం. అధికంగా చేరినవి ప్రాథమిక తరగతులు ఈ విద్యార్థులలో అత్యధికంగా ఒకటో తరగతిలో 1,38,153 మంది చేరగా, రెండో తరగతి నుంచి పదో తరగతి వరకు 2,29,919 మంది చేరారు. విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లోని అభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన బోధన వంటివి ఈ వృద్ధికి కారణాలుగా పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలో అగ్రస్థానం జిల్లాల వారీగా చూస్తే రంగారెడ్డి జిల్లా 36,325 విద్యార్థులతో అగ్రస్థానంలో నిలిచింది. ఇందులో హైదరాబాదుతో సరిహద్దు మండలాలు, పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా చేరికలు నమోదయ్యాయి. అధికారుల ప్రకారం, అగస్టు నెలాఖరు వరకు అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించారు. ఇది ప్రభుత్వ విద్యా వ్యవస్థ పట్ల ప్రజల మద్దతు పెరుగుతుందన్న సంకేతంగా భావిస్తున్నారు.

# జనాభా పెరుగుదలపై ఫోకస్ చేస్తున్నాం.



**జూలై11: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి** నారా చంద్రబాబు నాయుడు ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన సదస్సులో కీలక వ్యాఖ్యలు చేశారు. మన దేశానికి అతి పెద్ద ఆర్థిక వనరు జనాభానే అని ఆయన స్పష్టం చేశారు. జనాభా విషయంలో గతంలో ఉన్న అపోహలు తొలగిపోతున్నాయని, ఇప్పుడు అధిక జనాభా ఉన్న దేశాలు ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదల స్థిరపడుతున్నదని చంద్రబాబు అన్నారు. అమెరికాలో ఫర్టిలిటీ రేటు కేవలం 1.62 మాత్రమే ఉంది. జనాభా స్థిరంగా ఉండాలంటే కనీసం 2.1 ఉండాల్సిందే. లేకపోతే జనాభా తగ్గుతుంది," అని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన దేశంలో బీహార్ లో ఫర్టిలిటీ రేటు 3 శాతంగా ఉందని, ఏపీలో 1.7 శాతానికి చేరుకుందని చెప్పారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారని, ఇప్పుడు ఎక్కువ జనాభా ఉన్న దేశాలకు గౌరవం దక్కుతోందని చంద్రబాబు అన్నారు. గతంలో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు లేదనే చట్టాన్ని తాను తీసుకొచ్చానని, ఇప్పుడు జనాభా పెరుగుదలను తానే సమర్థిస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలో జనాభా పెరుగుదలపై దృష్టి సారించామని తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవ సదస్సులో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జనాభా స్థిరంగా ప్రపంచ దేశాలు ఇప్పుడు స్కిల్డ్ మానవ వనరుల కోసం పోటీ పడుతున్నాయని, భారతదేశానికి ఈ విషయంలో పెద్ద అవకాశం ఉందని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్య రంగాల్లో పెట్టుబడులు పెంచి, యువతను ప్రొడక్టివ్ ఫోర్స్‌గా మార్చుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. చివరిగా, చంద్రబాబు మాట్లాడుతూ, మన రాష్ట్రం లో జనాభా స్థిరంగా పెరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. సమతుల్యతతో కూడిన అభివృద్ధికి ఇది అవసరం. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఇది కీలకం," అని చెప్పారు.

# గత యేడాది కంటే తగ్గిన ఖరీఫ్ పంట సాగు



**జూలై11: హైదరాబాద్:** రాష్ట్రంలో గతేడాది కంటే ప్రస్తుత ఖరీఫ్లో సాగైన విస్తీర్ణంలో తగ్గుదల చోటు చేసుకుంది. వర్షాలు సకాలంలో, సరిపడా కురవకపోవడంతో పాటు, బోరు బావులు, చెరువుల్లో అంతంత మాత్రంగా ఉన్న నీటి నిల్వల ప్రభావం ఖరీఫ్ సాగుపై చూపుతోంది. 44.10 లక్షల ఎకరాల్లో మాత్రమే పంట సాగు ఈ వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 1.32 కోట్ల ఎకరాలు సాగవుతుందని అంచనా వేయగా, అందులో ఇప్పటివరకు 44.10 లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు వేసినట్లు వ్యవసాయ శాఖ నివేదికలో వెల్లడయింది. గతేడాది వానాకాలంలో ఇదే సమయానికి 46.95 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేయగా, రెండు సీజన్ల పంటలను పోలిస్తే ఈ సారి 2.85 లక్షలు తక్కువగా (2.85 సాగైనట్లు అంచనా వేసింది. ఇక ఈ ఏడాది జూన్లో 138 మి.మీ. వర్షపాత నమోదుకాగా, గతేడాదిలో 170 మి.మీ. వర్షం పడి పంటలు సాగుచేసేలా చేసింది. రాష్ట్రంలో అంతంత మాత్రంగా వర్షాలు కురిసిన చోట మాత్రమే పత్తి, మొక్కజొన్న, పెసలు, మిర్చి, సోయాబీన్, కంది తదితర ఆరు తడి పంటలు మాత్రమే వేశారు. గతేడాది పత్తి 33.10 ఎకరాలు సాగుచేయగా ఈసారి 31.25 లక్షల ఎకరాలు వేశారు. పెసలు 32 వేల ఎకరాల్లో వేయగా ఈసారి 27,123 ఎకరాలు, వరి 1.57 లక్షలు వేయగా, ఈసారి 2.15 లక్షలు ఎకరాలు సాగుచేశారు. మొక్కజొన్న 2.48 లక్షలు, కందులు 2.72 లక్షలు, సోయాబీన్ 2.65 లక్షలు, చెరుకు 15,100 ఎకరాల్లో రైతులు వేసినట్లు జూన్లో వ్యవసాయశాఖ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది ఖరీఫ్ సీజన్ అంటే ఏమిటి? ఖరీఫ్ సీజన్ అనేది భారతదేశ వ్యవసాయంలో ఒక ముఖ్యమైన పంటల సాగు కాలం. ఇది సాధారణంగా జూన్ నెలలో ప్రారంభమై, అక్టోబర్ లేదా నవంబర్ వరకు కొనసాగుతుంది. ఈ కాలంలో మోన్సూన్ (వర్షాకాలం) ప్రారంభమవడం వల్ల ఎక్కువగా వర్షాధారిత పంటల సాగు జరుగుతుంది. ఖరీఫ్ ప్రధాన పంటలు వరి, మొక్కజొన్న, జొన్న, వేరుశెనగ, సోయాబీన్, మిరప, నువ్వులు. వర్షాధారంగా సాగుతాయి, వేడి మరియు తేమ ఉన్న వాతావరణం అవసరం.

# తెలంగాణకు రెయిన్ అలర్ట్.. పలు జిల్లాలకు హెచ్చరికలు

తెలంగాణలో మళ్లీ వర్షాలు చెలరేగాయి. గురువారం రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదైంది. తాజాగా హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు రాష్ట్రానికి మరోసారి వర్షం హెచ్చరికలు జారీ చేశారు. నేటి నుంచి (జూలై 11) మరో మూడ్రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయన్నారు. చాలా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కొనసాగుతాయని అన్నారు. నేడు ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్ నగర్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో వర్షాలకు ఛాన్స్ ఉందన్నారు. వర్షం కురిసే సమయంలో అత్యవసరం ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. ఈ వర్షాలతో పాటు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో గంటకు 3040 కి.మీ వేగంతో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పిడుగులు కూడా పడే ఛాన్స్ ఉన్నందున వర్షం కురిసే సమయంలో అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. ఈ ఏడాది వర్షాకాలంలో తెలంగాణలో ఇప్పటివరకు సాధారణ వర్షపాతమే నమోదైంది. తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ నివేదిక ప్రకారం, నైరుతి రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్రంలో 131.7 మి.మీ. వర్షపాతం నమోదైంది. కొన్ని ప్రాంతాల్లో అయితే ఈ కాలానికి రాష్ట్ర సాధారణ సగటు వర్షపాతం 140.7 మి.మీ.గా ఉంది. ఈ కొద్దిపాటి లోటు కారణంగానే కొన్ని ప్రాంతాల్లో రైతులు ఆందోళన చెందుతున్నారు. రానున్న రోజుల్లో సరైన వర్షాలు కురుస్తాయ.

# పాకిస్తాన్ మిలిటరీ స్థావరాలపై బీఎల్ఏ భారీ దాడులు

**పాకిస్తాన్, జూలై 11** 18 చోట్ల సమకాలీన బాంబు దాడులు బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఆపరేషన్ బామ్ పేరిట పాకిస్తాన్ లోని బలూచిస్థాన్ ప్రాంతంలో మిలిటరీ స్థావరాలు, ప్రభుత్వ కార్యాలయాలపై ఒకేసారి 18 చోట్ల బాంబు దాడులు చేసింది. ఈ దాడులు అత్యంత వ్యూహాత్మకంగా, సమన్వయంతో జరిగాయి. లక్ష్యంగా మిలిటరీ స్థావరాలు, ప్రభుత్వ కార్యాలయాలు దాడుల్లో ముఖ్యంగా టార్గెట్ చేయబడినవి పాకిస్తాన్ ఆర్మీ గారిసన్లు, ఇంటలిజెన్స్ ఆఫీసులు, మరియు ప్రభుత్వ భవనాలు. క్వెట్టా, తుర్బత్, పంజ్గూర్, గ్వాదర్ వంటి జిల్లాల్లో తీవ్ర మారణహోమం చోటు చేసుకుంది. బీఎల్ఏ ప్రకటన: ప్రభుత్వ ఆపద్ధర్మ చర్యలకు ప్రతీకారం బీఎల్ఏ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఈ దాడులు పాకిస్థాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీసుకున్న ప్రతీకార చర్యలు. గాబలూచిస్థాన్‌లో జరుగుతున్న ఆర్థిక దోపిడి, మానవ హక్కుల ఉల్లంఘనలను నిరసిస్తూ ఈ దాడులు జరిగాయని వారు పేర్కొన్నారు. బలూచిస్థాన్‌లో హై అలర్ట్ ఈ దాడుల తర్వాత రాష్ట్రం మొత్తం హై అలర్ట్‌కి వెళ్లింది. పాక్ ఆర్మీ విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టింది. అనధికార సమాచారం ప్రకారం పలువురు మృతి చెందినట్లు, మరికొందరు గాయపడినట్లు తెలుస్తోంది. బలూచిస్థాన్ ఉద్యమం నేపథ్యం బలూచిస్థాన్‌లో పలు వేర్పాటువాద సంఘాలు స్వాతంత్ర్యం అధికస్వశాసనం కోరుతూ పోరాటం చేస్తున్నాయి. ప్రకృతి వనరులతో నిండి ఉన్న ఈ



ప్రాంతంపై ప్రభుత్వం ఆధిపత్యం ప్రదర్శిస్తోందని వారు విమర్శిస్తున్నారు.

# ప్రధాని మోదీపై పంజాబ్ సీఎం భగవంత్ మాన్ విమర్శలు

**ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన భారత ప్రధాని నరేంద్ర మోదీ**

**జూలై 11** ఇటీవల ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లో పర్యటనకు వెళ్లారు. ఈ పర్యటనలో ఆయన ఆయా దేశాల పార్లమెంట్లను ఉద్దేశించి ప్రసంగించారు. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం చేయడం, వ్యాపార అవకాశాలు, సాంస్కృతిక మార్పిడులు ప్రధాన ఉద్దేశ్యాలుగా ఉన్నాయి. భగవంత్ మాన్ తీవ్ర వ్యాఖ్యలు నేత భగవంత్ మాన్ ప్రధాని విదేశీ పర్యటనపై తీవ్ర విమర్శలు చేశారు. భారత దేశంలో 140 కోట్ల ప్రజలు ఉన్నా, మోదీ కేవలం 10 వేల మంది జనాభా ఉన్న దేశాలను పర్యటిస్తున్నారు. ఆయన ఎక్కడికెళ్లారో దేవుడికే తెలుసు. అవార్డులు అందుకుంటూ తిరుగుతున్నారు కానీ దేశ ప్రజలతో ముడిపడి ఉండటం లేదు," అని ఆయన వ్యాఖ్యానించారు. విదేశాంగశాఖ ఘాటుగా స్పందన ఈ వ్యాఖ్యలపై భారత విదేశాంగశాఖ తీవ్రంగా స్పందించింది. భగవంత్ మాన్ వంటి ఉన్నత స్థాయి వ్యక్తి చేసిన వ్యాఖ్యలు బాధ్య తారాహిత్యంగా ఉన్నాయని మండిపడింది. ఇలాంటి వ్యాఖ్యలు వారి వ్యక్తిగత స్థాయిని తగ్గించడమే కాక, భారత్ స్నేహపూర్వకంగా మెలిగే ఇతర దేశాల పట్ల



అనవసర అపహాస్యం," అని తెలిపింది. మోదీ పర్యటనల నేపథ్యం ప్రధాని మోదీ విదేశీ పర్యటనలు తరచుగా భారత స్వదేశ రాజకీయాల్లో విమర్శలకు గురవుతుంటాయి. కానీ ఈ పర్యటనల ద్వారా అంతర్జాతీయ సంబంధాలను మెరుగుపరచడం, పెట్టుబడుల ప్రోత్సాహం, భారత ఓవర్సీస్ డయాస్పోరాతో సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉంటాయని కేంద్రం చెబుతుంది.

# ఓటీటీలోకి వచ్చేసిన 8 వసంతాలు


**జూలై 11** జూన్ నెలలో థియేటర్లలోకి వచ్చి మిశ్రమ స్పందనలు పొందిన చిత్రం 8 వసంతాలు. మను, మధురం వంటి విభిన్న చిత్రా



లతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న ఫణీంద్ర నర్సెట్టి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. మ్యాడ్ ఫేమ్ అనంతిక సనీల్ కుమార్ ప్రధాన పాత్రలో నటించగా, రవి దుగ్గిరాల, హను రెడ్డి, కన్నా పసునూరి కీలక పాత్రలు పోషించారు. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మించడం విశేషం. థియేటర్లలో విడుదలైన తర్వాత, ఒక సన్నివేశంలో బ్రాహ్మణుడిపై చిత్రీకరణకు సంబంధించి ఒక జర్నలిస్ట్ అడిగిన ప్రశ్న బాగా వైరల్ అవ్వడం సినిమాకు మరింత ప్రచారం కల్పించింది. ఇప్పుడు ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చేసింది, నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ అందుబాటులో ఉంది. కథాంశం: అనుభవాల సమాహారం8 వసంతాలు కథ శుద్ధి అయోధ్య (అనంతిక సనీల్ కుమార్) అనే బలమైన మరియు ప్రతిభావంతమైన యువతి చుట్టూ తిరుగుతుంది. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన శుద్ధి, తన అనుభవాల ఆధారంగా పదహారేళ్లకే భావోద్వేగభరితమైన ఒక పుస్తకాన్ని రాస్తుంది. ఈ పుస్తకం చదివి ఎంతో మంది మారతారు. మార్షల్ ఆర్ట్స్‌లో మంచి ప్రావీణ్యం ఉన్న శుద్ధికి మార్షల్ డోజోలో వరుణ్ (హను రెడ్డి) పరిచయం అవుతాడు.

# ఉద్యాన ఉత్పత్తుల్లో ఏపీ నం 1

**గన్నవరం (విజయవాడ) జూలై 11 :** గత కొన్ని దశాబ్దాలుగా మన రాష్ట్రం ఉద్యాన ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతిని సాధించిందని, 15.9 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 275.13 మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో దేశంలోనే ఐదవస్థానంలో నిలిచిందని రాష్ట్రగవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యన విశ్వ విద్యాలయం 6వస్నాతకోత్సవ కార్యక్రమాన్ని కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణభారత్ ట్రస్ట్లో గురువారం ఉదయం నిర్వహించారు. ఈకార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఛాన్సలర్దాలో గవర్నర్ ముఖ్యఅతిధిగా హాజరై బ్యాచిలర్ డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్, పిహెచ్‌ఎ పూర్తిచేసిన విద్యార్దులకు పట్టాలు ప్రధానం చేసారు. ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బంగారు పతకాలు, ప్రశంసాపత్రాలను గవర్నర్ చేతుల మీదుగా బహుకరించారు. ఉద్యానపంటలు - ఆహార భద్రతకు అద్భుతమైన దారి ఈసందర్భంగా గవర్నర్ నజీర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఉద్యానపంటల పాత్ర ప్రముఖంగా ఉందన్నారు. ఉద్యాన పంటల సాగులో నూతన పద్దతులు పాటించటం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఈదిశగా శాస్త్ర వేత్తలు కృషిచేయాలని సూచించారు. పోషకాహారకొరతను నివారించటంతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచటంలో ఉద్యానరంగం కీలక పాత్రపోషిస్తుందని అభిప్రాయపడ్డారు. 2024 జిడిపిలో వ్యవసాయ అనుబంధరంగాలు దాదాపు 16శాతం వాటాను కలిగి ఉన్నాయని తెలిపారు. వ్యవసాయం కేవలం జీవనోపాధి కాదు అది జీవన విధానం అన్న హరిత విప్లవ పితామహుడు స్వామినాధన్ మాటలను ఈసందర్భంగా ఊటంకించారు. మిరప, కోకో, ఆయిల్పామ్, బొప్పాయి, జీడిపప్పు, నారింజ, టమోట, అరటి వంటి అనేక పంటల ఉత్పత్తి, ఉత్పాదకతకు మార్గదర్శకంగా దేశంలోనే ప్రధాన ఉద్యాన కేంద్రంగా మన రాష్ట్రం నిలవ బోతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేసారు. అల్పకాలంలో విశిష్ట విజయాలు సాధించిన విశ్వవిద్యాలయం ఈ విశ్వవిద్యాలయం స్థాపించిన అనతి కాలంలోనే ఎందరో విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దటం అభినందనీయమన్నారు. ఈవిశ్వవిద్యాలయం ద్వారా 38 రకాల అధికదిగుబడినిచ్చే వంగడాలను అభివృద్ధిచేసి రైతులకు అందించినట్లు గవర్నర్ వివరించారు. వీటిలో 31 రకాలను గత రెండు సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో సెంట్రల్ వెరైటీ రిలీజ్ కమిటీ అధికారికంగా ప్రకటించిందని గుర్తుచేసారు.




# దేశం కోసం ఆడాలని క్రీడా కారులకు గంభీర్ సూచన

**టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్**

**జూలై 11** టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ మరోసారి తన నిష్కర్షాత్మక వైఖరిని ప్రదర్శించారు. ఇటీవల విదేశీ పర్యటనలకు వెళ్లే సమయంలో ఆటగాళ్ల కుటుంబాలను వెంట తీసుకెళ్లడంపై బీసీసీఐ కొన్ని మార్గదర్శకాలను జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గంభీర్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆటగాళ్లకు కుటుంబం ముఖ్యమే అయినా, దేశ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. మనం హాలిడే ట్రిప్ కోసం విదేశాలకు రాలేదని,దేశం కోసం ఆడటానికి వచ్చామని అన్నారు. ఏదైనా పర్యటనకు వెళ్లినప్పుడు డ్రెస్సింగ్ రూమ్ లో చాలా తక్కువ మందితో ఉండాల్సి ఉంటుందని, వారితో పని చేసి దేశం గర్వపడేలా చేయాల్సిన బాధ్యత మనపై ఉంటుందని గంభీర్ చెప్పారు. తమ అభిప్రాయాలను కుటుంబానికి సమయం కేటాయించాల్సిందేనని, అయితే, దేశం కోసం ఆడేందుకు వచ్చినప్పుడు మన దృష్టి ఆటపైనే ఉండాలని అన్నారు. తన వరకైతే తనకు ఈ లక్ష్యమే ఎక్కువని చెప్పారు. మనకు ప్రతిరోజు పోరాటమేనని, దేశం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు ఇది తప్పదని గంభీర్ అన్నారు. ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాలను వెల్లడించే హక్కు ఉంటుందని, డ్రెస్సింగ్ రూమ్ కల్చర్ గురించి కూడా మాట్లాడుకోవచ్చని చెప్పారు. మన విజయాలలో కుటుంబాల పాత్ర ఎక్కువగా ఉంటుందని అన్నారు. చటేశ్వర్ పుజారా తో ముఖాముఖిలో గంభీర్ ఈ మేరకు తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఆటగాళ్ల దృష్టి పూర్తిగా క్రికెట్‌పైనే ఉండాలని గంభీర్ అభిప్రాయపడ్డారు. ఒకసారి




బరిలోకి దిగాక మన ప్రాధాన్యత ఆటపైనే ఉండాలి. ప్రత్యేకించి డ్రెస్సింగ్ రూమ్‌లో చాలా తక్కువ మంది ఉంటారు. వారి మధ్య కట్టుదిట్టమైన ఐక్యత అవసరం. దేశం కోసం పోరాడాలన్న తపన ప్రతి ఒక్కరిలో ఉండాలి" అని చెప్పారు. బీసీసీఐ ఇటీవల తీసుకున్న నిర్ణయం ప్రకారం, విదేశీ పర్యటనల్లో ఆటగాళ్ల కుటుంబ సభ్యులకు పరిమిత అనుమతి మాత్రమే ఉంటుంది. ప్రత్యేకించి లాంగ్ టూర్‌ల సమయంలో ఆటపై దృష్టి మరలకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకున్నారు.గంభీర్ ఎప్పుడూ డిసిప్లిన్, నిబద్ధతకు ప్రసిద్ధి. ఆటగాళ్లు జట్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని అతను స్పష్టం చేశారు. దేశం కోసం ఆడటమే గొప్ప గౌరవం, అది ఆటగాళ్ల ప్రాధాన్యత కావాలి," అని అన్నారు.

# భారత వన్డే జట్టుకు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపిక?

**భారత యువ బ్యాట్స్‌మన్ శుభ్‌మన్ గిల్**

**జూలై 11** పేరును వన్డే జట్టు కెప్టెన్‌గా పరిశీలిస్తున్నట్లు జాతీయ మీడియాలో వస్తున్న వార్తలు ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. టీమిండియాకు వన్డే ఫార్మాట్‌లో నాయకత్వ బాధ్యతలు అప్పగించేందుకు గిల్‌ను బీసీసీఐ సిద్ధం చేస్తోందని, శ్రీలంకతో రానున్న వన్డే సిరీస్‌లో ఆయన కెప్టెన్‌గా బరిలోకి దిగే అవకాశముందని సమాచారం. అలాగే గిల్ కు టీ20 వైస్ కెప్టెన్సీని కూడా అప్పగిస్తారని ఊహాగానాలు వెలువడుతున్నాయి. దీనిపై ప్రస్తుత వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ తో బీసీసీఐ చర్చలు జరిపినట్లు సమాచారం. అయితే శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. టెస్టు క్రికెట్‌లో రోహిత్ శర్మ ఫామ్ కోల్పోవడంతో అతని టెస్ట్ కెరీర్ ముగియడం అనివార్యమని అంతా భావించారు. గొప్ప విజయాలను ఆస్ట్రేలియా పర్యటనలో పేలవ ప్రదర్శన తర్వాత ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్




శర్మ టెస్టుల నుంచి తప్పుకున్నాడు. కెప్టెన్‌గా రోహిత్ భారత్‌కు అనేక గొప్ప విజయాలను అందించినప్పటికీ బ్యాటర్‌గా టెస్టుల్లో అంత గొప్పగా రాణించలేకపోయాడు. 2027 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకొని రోహిత్, కోహ్లీ వన్డేలలో కొనసాగాలని నిర్ణయించుకున్నారు. వన్డేలలో రోహిత్ శర్మ అద్భుతమైన రికార్డు కలిగి ఉన్నందున కెప్టెన్‌గా కొనసాగుతాడని అందరూ ఊహించారు. అయితే ఒక ప్రముఖ జర్నలిస్ట్ సోషల్ మీడియా వేదికపై చేసిన పోస్ట్ ప్రకారం, టీమిండియా తదుపరి వన్డే సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ టీమిండియా తదుపరి వన్డే సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు తెలిపారు. టెస్టుల్లో టీమిండియా పగ్గాలు చేపట్టిన గిల్, రోహిత్ నుంచి వన్డే సారథ్య బాధ్యతలను కూడా తీసుకోనున్నట్లు చెప్పారు.

# రష్యా పై కోపంతోనే ట్రంప్ ఉక్రెయిన్ కు ఆయుధాలు

**అమెరికా రక్షణ మంత్రిత్వ శాఖ జూలై 11** ఇటీవల ఉక్రెయిన్‌కు ఆయుధాల పంపిణీని తాత్కాలికంగా నిలిపివేసింది. అమెరికా ఆయుధ నిల్వలు గణనీయంగా తగ్గిపోతున్నాయని, అలాగే ఖతార్ లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడుల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా క్షిపణి రక్షణ డిమాండ్ పెరుగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం: ఆయుధాల సరఫరాకు గ్రీన్ సిగ్నల్ అయితే ఈ విధానానికి విరుద్ధంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్‌కు ఆయుధాల సరఫరాను పునరుద్ధరించారు. 155 మి.మీ ఆర్టిలరీ షెల్స్, ప్రెసిషన్ గైడెడ్ మిసైళ్లు తదితర ఆయుధాలను మళ్లీ ఉక్రెయిన్‌కు పంపనున్నారు. రక్షణ శాఖ ఆశ్చర్యం, కానీ ఆదేశాలకు అమలు ఈ నిర్ణయం పట్ల రక్షణ మంత్రి హెగ్సెత్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అధ్యక్షుడు తానే ప్రకటించారని, తనతో సంప్రదించలేదని తెలిపారు. అయినప్పటికీ అధ్యక్షుని ఆదేశాలు అమలవుతాయని స్పష్టం చేశారు. రష్యా దాడుల తీవ్రత - ట్రంప్ స్పందన రష్యా మాట వినకుండా ఉక్రెయిన్‌పై దాడులను తీవ్రతరం చేయడం వల్లే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. ఉక్రెయిన్ 500కి పైగా డ్రోన్లు, క్షిపణులతో రష్యా వైమానిక దాడులను ఎదుర్కొంటున్న సమయంలో, ఆయుధాల అవసరం తీవ్రంగా ఉంది. వైట్ హౌస్ సమర్థన: మానవ హక్కుల పరిరక్షణకు మద్దతు ఈ నిర్ణయం గురించి వైట్ హౌస్ స్పందిస్తూ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మానవ హక్కులను ఉల్లంఘిస్తున్నారనే అసహనంతో ట్రంప్ స్వయంగా ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపింది. ఉక్రెయిన్ ఆత్మరక్షణకు మద్దతుగా నిలబడటం అనివార్యమని స్పష్టం చేసింది. ఉక్రెయిన్ 500కు పైగా డ్రోన్లు, క్షిపణులతో రష్యా వైమానిక దాడులను భారీగా ఎదుర్కొంటున్న తరుణంలో ఈ ఆయుధాల సరఫరా పునరుద్ధరణ జరిగింది.




# రెండు వారాల్లో కోటి కిలోమీటర్లు ప్రయాణం

**జూలై 11** భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో కూడిన యాక్సియం 4 బృందం రెండు వారాల్లో 230 సూర్యోదయాలను వీక్షించారు. దీంతో పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో సుమారు కోటి కిలోమీటర్లు దూరం ప్రయాణించినట్లు యాక్సియం స్పేస్ వెల్లడించింది. 250 మైళ్ల ఎత్తులో నుంచి తమ డౌన్ టైమ్ చిత్రాలు, వీడియోలను తీసిందని చెప్పింది. భూమిని చూస్తూనే తమ ప్రియమైన వారితోనూ మాట్లాడారని పేర్కొంది. తమ రోజువారీ కఠిన షెడ్యూల్ లో ఇలాంటి క్షణాలు కాస్త విరామాన్ని ఇస్తాయని తెలిపింది. నాసా అనుమతి కోసం ఎదురుచూపులు మరోవైపు శుభాంశు శుక్లాతోపాటు పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ విస్నీవ్‌స్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ) ఐఎస్ ఎస్‌లో తమ చివరి రోజును గడిపారు. కాగా తిరిగి భూమిపైకి వచ్చేందుకు నాసా అనుమతి కోసం ఎదురు చూస్తున్నారు. ఈ యాగ్జియం4 ప్రైవేట్ స్పేస్ మిషన్‌లో భాగంగా ఫాల్కన్9 రాకెట్ ద్వారా వీరందరూ కలిసి జూన్ 25న ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి బయలుదేరారు. దాదాపరు 28 గంటల ప్రయాణం తర్వాత డ్రాగన్ అంతరిక్ష నౌక మరుసటి రోజు అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించారు. అంతరిక్షంలోకి వెళ్లినప్పటి నుంచి శుక్లాతో పాటు ఇతర వ్యోమగాములు అనేక ప్రయోగాలు చేపట్టారు. బయోమెడికల్ సైన్స్, అధునాతన పదార్థాలు,న్యూరోసైన్స్, వ్యవసాయం, అంతరిక్ష సాంకేతికతతో కలిపి దాదాపు 60కి పైగా ప్రయోగాలు చేపట్టారు. దీంతో ఇప్పటివరకు అత్యధిక పరిశోధనలను నిర్వహించిన యాగ్జియం స్పేస్ ప్రైవేట్ వ్యోమగామి



మిషన్‌గా ఆక్సియమ్4 మిషన్ నిలిచింది. ఈ పరిశోధనలు మానవ అంతరిక్ష అన్వేషణతో పాటు భూమిపై జీవనాన్ని మార్చగలవని అంటున్నారు. డయాబెటిస్ నిర్వహణ, వినూత్న క్యాన్సర్ చికిత్సలు, మానవ ఆరోగ్యం మానిటర్ చేయడంలో పురోగతి సాధిస్తాయని చెబుతున్నారు. తమ మానసిక ఆరోగ్యంపై ప్రభావంపైనా అధ్యయనం ముఖ్యంగా శుక్లా ఖగోళంలోని జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టంపై పరిశోధన చేపట్టారు.

# టీసీఎస్ ఉద్యోగులను వెంటాడుతున్న భయం..




**దేశంలో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ**

**జూలై 11** అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇంకా 2024 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సాలరీ ఇంక్రిమెంట్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం ఆలస్యం కావడం ఉద్యోగుల్లో భవిష్యత్ భద్రతపై సందేహాలు, ఆందోళనలకు దారితీస్తోంది. మానవ వనరుల విభాగం మిలింద్ లక్కడ్ వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రస్తుతం గ్లోబల్ ఆర్థిక అనిశ్చితి క్లయింట్ డీల్ వాయిదాలు, ఒప్పందాల ఆలస్యం వంటి అంశాల వల్ల సాలరీ రివిజన్ గురించి తుది నిర్ణయం తీసుకోవడం కష్టంగా మారిందని తెలిపారు. అదనంగా, సంస్థ దినివీ కృష్ణివాసన్ మాట్లాడుతూ, "మేము ఉద్యోగుల కష్టాన్ని గుర్తిస్తున్నాం. కానీ వేతనాల పెంపు వంటి ముఖ్యమైన అంశంపై స్పష్టత ఉన్న తర్వాతే నిర్ణయం తీసుకుంటాం. నో సాలరీ ఇంక్రిమెంట్ ప్రస్తుతం మార్కెట్‌లో కొన్ని అనిశ్చితులు ఉన్నాయ"ని చెప్పారు. ప్రతిసారి గిదిళీ సాధారణంగా ఏప్రిల్ 1న జీతం పెంపు ప్రక్రియను, ఉద్యోగులకు సాలరీ ఇన్క్రిమెంట్లు ప్రకటిస్తూ ఉంటుంది. కానీ ఈ ఏడాది కంపెనీ అలా చేయలేదు. ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో, ఉద్యోగులు ఆందోళనలో ఉన్నారు. ప్రస్తుతంలో పనిచేస్తున్న వారిలో ముఖ్యంగా మధ్యస్థాయి మరియు జూనియర్ లెవల్ ఉద్యోగులు ఈ ఆలస్యం ఇబ్బందిని వ్యక్తం చేస్తున్నారు. గత రెండేళ్లుగా కంపెనీ ఆదాయం పెరిగినప్పటికీ, సేలరీ హైక్స్ విషయంలో ఆలస్యం జరగడం వారి ఆర్థిక భద్రతపై ప్రభావం చూపిస్తోంది. దీర్ఘకాలిక ప్రణాళికపై దృష్టి మొత్తం హెడ్‌కౌంట్ 6,13,069కి చేరింది.

# యువరాజ్ సింగ్ తనయుడిని చూసారా?

**టీమిండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్**

**జూలై 11** టీమిండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ తన కుటుంబంతో కలిసి తాజాగా ఓ ఈవెంట్‌లో సందడి చేశాడు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు ఒరియన్ తో కలిసి తీసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చిన్న తనంలోనే క్రికెట్ అభిమానుల మనసు దోచిన యువీ, ఇప్పుడు తండ్రిగా తన బాధ్యతల్ని ఎంతో ప్రేమగా నిర్వహిస్తున్నట్టు ఈ ఫోటోల ద్వారా స్పష్టమవుతోంది.తండ్రి వైపు చూస్తూ చిరునవ్వులు చిందిస్తున్న జూనియర్ యువరాజ్‌ను ఆ ఫోటోల్లో చూడొచ్చు. తండ్రీ కొడుకులు ఇద్దరూ సూటూబూటూ వేసి డైనమిక్‌గా కనిపిస్తున్నారు. ఈ ఫోటో షూట్ లో యువీ ఆర్థాంగి హేజెల్ కీచ్, కుమార్తె ఆరా కూడా పాల్గొన్నారు. తన బిడ్డ గతంలో ఓ ఇంటర్వ్యూలో యువరాజ్ మాట్లాడుతూ, ఓరియన్ క్రికెటర్ కావాలని తాను కోరుకోవడం లేదని, ఒకవేళ అతడు క్రికెటర్ అవ్వాలనుకుంటే మాత్రం అడ్డు చెప్పబోనని స్పష్టం చేశాడు. ఓ తండ్రిగా, క్రికెటర్ గా తన బిడ్డ కూడా క్రికెటరే అవ్వాలని భావించడం సబబు కాదని, పెద్దయ్యాక వారి ఇష్టాయిష్టాలను అనుసరించి ప్రోత్సహించాలని యువీ ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. యువరాజ్, బాలీవుడ్ నటి హేజెల్ కీచ్ ప్రేమలో పడి 2017 నవంబర్ 30న పెళ్లి చేసుకున్నారు. 2022లో వీరికి తొలి సారిగా కుమారుడు జన్మించగా ఆ తర్వాత కుమార్తె జన్మించగా, ఆమెకు ఆరా అని పేరుపెట్టారు. జీవితం క్యాన్సర్‌ను జయించి మళ్లీ క్రికెట్‌కు తిరిగొచ్చిన యువ రాజ్ సింగ్, ఎంతో మంది అభిమానులకు స్ఫూర్తిగా నిలిచాడు.



# సౌత్ ఇండస్ట్రీపై సంజయ్ దత్ సంచలన వ్యాఖ్యలు!

**బాలీవుడ్ ప్రముఖ నటుడు సంజయ్ దత్**

**జూలై 11** గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. ఒకప్పుడు హిందీ చిత్రాల్లో తన దైన నటనతో అలరించిన సంజయ్, ఇప్పుడు దక్షిణాది సినీ పరిశ్రమలోనూ సత్తా చాటుతున్నారు. ముఖ్యంగా తన సెకండ్ ఇన్నింగ్స్‌లో విలన్ పాత్రలు, కీలక క్యారెక్టర్ ఆర్టిస్టుగా తన ప్రత్యేకతను నిరూపించుకుంటున్నారు. కేజీఎఫ్ చిత్రంలో అధీర్హా పాత్రతో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న సంజయ్ దత్, ప్రస్తుతం తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన కన్నడ చిత్రం కేడీ-ది డెవిల్ ప్రమోషన్‌లో భాగంగా మీడియాతో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. సంజయ్ దత్ తన అభిప్రాయాలను పంచుకుంటూ, కాలంతో పాటు మనం కూడా మారాల్సిన అవసరం ఉంది. సౌత్ ఇండియన్ సినిమాలు, ముఖ్యంగా తెలుగు సినిమాల్లో వచ్చిన మార్పులను అన్ని భాషల వారు ఆచరిస్తే బాగుంటుంది" అని స్పష్టం చేశారు. బాలీవుడ్ చిత్ర పరిశ్రమ గతంతో పోలిస్తే ఇప్పుడు చాలా కోల్పోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు సినిమాలన్నీ కూడా నంబర్ల చుట్టూ తిరుగుతున్నాయి. మూస పద్ధతిని పక్కన పెట్టకుండా, కొన్ని విషయాలను పట్టుకొని పోతే నష్టం మరింత ఉంటుంది" అని సంజయ్ దత్ హెచ్చరించారు.

# భారత్, చైనా సంబంధాలు మెరుగవుతున్నాయా?

**జూలై 11** భారత్, చైనాలు తమ సరిహద్దుల్లో ఏళ్ల తరబడి ఉద్రిక్తతల తర్వాత నెమ్మదిగా సంబంధాలను మెరుగుపరుచుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల భారత్‌కు చెందిన ఇద్దరు సీనియర్ ప్రతినిధులు చైనాను సందర్శించడాన్ని రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడుతున్నాయనడానికి సంకేతంగా చూస్తున్నారు. జూన్‌లో భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లు వేరువేరుగా షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సమావేశాల కోసం చైనాలో పర్యటించారు. షాంఘై సహకార సంస్థలో చైనా, రష్యా, ఇరాన్, పాకిస్తాన్ తదితర దేశాలు సభ్యులుగా ఉన్నాయి. గత ఐదేళ్లలో చైనాలో పర్యటించిన మొదటి సీనియర్ భారత ప్రతినిధి రాజ్‌నాథ్ సింగ్ మాత్రమే. భారత్, చైనా మధ్య ప్రధాన సమస్య భారత్, చైనా మధ్య ప్రధాన సమస్య వారి 3,440 కిలోమీటర్ల సరిహద్దు. కొన్నిచోట్ల ఇది స్పష్టంగా గుర్తించలేదు. నదులు, సరస్సులు, మంచు కారణంగా కొన్ని ప్రాంతాలలో సరిహద్దు మారుతుంటుంది, దీనివల్ల రెండు దేశాల సైనికుల మధ్య ఘర్షణలు తలెత్తిన సందర్భాలున్నాయి. కీలక ఒప్పందాలు 2020 జూన్‌లో లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్, చైనా సైనికులు ఘర్షణ పడిన తర్వాత రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. 1975 తర్వాత ఈ రెండు దేశాల మధ్య సైనికులు ప్రాణాలు పోయినంతటి తీవ్ర పోరాటం ఇదే. ఈ ఘటనలో కనీసం ఇరవై మంది భారత సైనికులు, నలుగురు చైనా సైనికులు మరణించారు. అప్పటి నుంచి, రెండు వైపులా సైనిక ప్రతిష్టంభనలు నెలకొన్నాయి. కానీ, ఇప్పుడు వారు మాట్లాడుకోవడానికి, కలిసి పనిచేయడానికి సుముఖంగా ఉన్నట్లు కనిపిస్తోంది. నిరుడు లద్దాఖ్ ప్రాంతంలో కొన్ని ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి భారత్, చైనాలు అంగీకరించాయి. రెండు దేశాల మధ్య డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసులను జనవరిలో తిరిగి ప్రారంభించారు, వీసా ఆంక్షలను సడలించారు. భారత యాత్రికులకు అనుమతులు ఆరేళ్ల తర్వాత భారత యాత్రికులకు టిబెట్ అటానమస్ రీజియన్‌లోని పవిత్ర కైలాశ పర్వతం, సరస్సును సందర్శించడానికి అనుమతులు లభించాయి. అయినప్పటికీ, రెండు దేశాల మధ్య సవాళ్లు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. భారత రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి చైనా. నిరుడు చైనాతో భారత్ ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు రూ.10 లక్షల కోట్లకు చేరింది. భారత్ ముఖ్యంగా అరుదైన భూఖనిజాల(రేర్ ఎర్త్ మినరల్స్) కోసం చైనాపై ఆధారపడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్థిక సంబంధాలను పెంపొందించుకోవడానికి సరిహద్దు ప్రాంతాలలో శాంతి చాలా అవసరం. చైనా ఎక్కువగా తైవాన్‌పైనే దృష్టి చైనా ఎక్కువగా తైవాన్‌పైనే దృష్టి పెడుతోంది, కాబట్టి ప్రస్తుతానికి ఉమ్మడి హిమాలయ సరిహద్దులో భారత్‌తో శాంతిని



కోరుకుంటోంది. కానీ, తమ ఎదుగుదలను అడ్డుకోవడానికి అమెరికా, పాశ్చాత్య దేశాలు ఇండియాను ఉపయోగిస్తున్నాయని చైనా అనుమానిస్తోంది.